# చదువే భవిష్యత్తుకు బంగారు బాట లింగంగుంటలో విద్యార్థినులకు ధనుంజయరెడ్డి ఆర్థిక సహాయం

అవంతసాగరం సెప్టెంబర్ 8 ప్రజాన్యూస్ నెట్ వర్క్ : లింగంగుంట గ్రామానికి చెందిన కుంటా పెంచలరావు కుటుంబంలోని విద్యార్థినులు కుంటా హర్షిత, కుంటా హర్షిణీల విద్యాభ్యాసానికి నెల్లూరు డీసీసీబీ చైర్మన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డి ఆర్థిక సహాయం అందించారు. కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా విద్యార్థినుల చదువుకు ఎలాంటి ఆటంకం కలగకూడదనే ఉద్దేశంతో ఈ సహాయాన్ని అందించినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ధనుంజయరెడ్డి మాట్లాడుతూ.. పేదరికం విద్యార్థుల చదువుకు అడ్డంకిగా మారకూడదని, ప్రతి విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్నదే తమ ఆకాంక్ష అని అన్నారు. విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులను అధిగమించి చదువుపై పూర్తి దృష్టి సారించాలని, మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని ఆకాంక్షించారు.చదువుకున్న కుటుంబం ఆర్థికంగా, సామాజికంగా బలపడుతుందని, అందువల్ల ప్రతి కుటుంబం తమ పిల్లల విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. విద్యార్థులకు అవసరమైన సమయంలో చేయూత అందించడం ద్వారా వారి భవిష్యత్తుకు భరోసా కల్పించవచ్చని పేర్కొన్నారు.కార్యక్రమంలో సీపీఎం నాయకులు మంగళ పుల్లయ్య పాల్గొని విద్యార్థినులను ప్రోత్సహించారు. విద్యాభ్యాసానికి ఆర్థిక సహాయం అందించిన ధనుంజయరెడ్డికి విద్యార్థుల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.లింగంగుంట గ్రామంలో విద్యార్థుల విద్యకు మెట్టుకూరు



కుటుంబం నుంచి అందుతున్న సహకారం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ విద్యార్థి చదువును మధ్యలో నిలిపివేయకుండా చేయూత అందించడం అభినందనీయమని పేర్కొన్నారు

# ఇది ప్రజా పాలనా..?ఎమర్జెన్సీ పాలనా..?

**కేసీఆర్‌పై దాడికి కుట్ర జరుగుతోందంటూ ఆరోపణలు..**

**బీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల హౌస్ అరెస్టులపై మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ ఆగ్రహం**

**(దేవరకొండ మండలం)సెప్టెంబర్ 08, ప్రజా న్యూస్ నెట్‌వర్క్** :కాంగ్రెస్ ప్రభుత్వం, పోలీసుల తీరుపై దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను హౌస్ అరెస్టులు చేస్తూ, మరోవైపు ప్రతిపక్ష నేత కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం వైపు అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలు వెళ్తున్నా పోలీసులు ఎందుకు అడ్డుకోవడం లేదని ప్రశ్నించారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై చర్చించాల్సిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గౌరారం వద్ద ఎందుకు కాపు కాస్తున్నారని, కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం వద్ద వారికి ఏం పని అని నిలదీశారు. కవ్వంపల్లి సత్యనారాయణను ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్‌పై దాడికి కంటైనర్లలో ఎమ్మెల్యేలు, కార్యకర్తలను తరలిస్తున్నారంటూ ఆయన ఆరోపించారు. ప్రతిపక్ష నేత వ్యవసాయ క్షేత్రం వద్ద ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడుతున్న సమయంలో పోలీసులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హింసను ప్రేరేపిస్తున్నారా అని ప్రశ్నించిన రవీంద్రకుమార్, ఒకవైపు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులను హౌస్ అరెస్టులు చేస్తూ మరోవైపు అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలకు స్వేచ్ఛ ఇవ్వడం ఏ విధమైన ప్రజాస్వామ్యమని నిలదీశారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలకు ఒక న్యాయం, అధికార పార్టీకి మరో న్యాయమా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి డైరెక్షన్‌లోనే కేసీఆర్‌పై దాడికి కుట్ర జరుగుతోందని ఆయన ఆరోపించారు. హోంశాఖ బాధ్యతలు నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడాల్సిన బాధ్యతను విస్మరిస్తున్నారని విమర్శించారు. ప్రజా పాలన పేరుతో పోలీసుల రాజ్యం నడుస్తోందని మండిపడ్డారు. కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం వద్ద చోటుచేసుకుంటున్న పరిణామాలపై ప్రభుత్వం వెంటనే స్పందించి పరిస్థితిని అదుపులోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్ష నేతపై



దాడికి కుట్ర జరుగుతోందని ఆరోపణలు వస్తున్నప్పటికీ ప్రభుత్వం, పోలీసులు పట్టించుకోకపోవడం ఆందోళన కలిగించే విషయమని అన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను కాపాడేలా వ్యవహరించాలని, ప్రతిపక్షాల గొంతును అణచివేసే విధానాలకు స్వస్తి పలకాలని రమావత్ రవీంద్రకుమార్ హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం, పోలీసుల తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు

# మహిళా ప్రజాప్రతినిధులపై దాడికి తీవ్ర నిరసన

**పటాన్‌చెరులో భారీ ర్యాలీ.. మహిళా ప్రజాప్రతినిధుల గౌరవాన్ని కాపాడాలని బీఆర్ఎస్ నాయకుల డిమాండ్**

(పటాన్‌చెరు మండలం), సెప్టెంబర్ 08, ప్రజా న్యూస్ నెట్‌వర్క్ :నిన్న అసెంబ్లీ గేటు వద్ద బీఆర్ఎస్ మహిళా శాసనసభ్యులు, మాజీ మంత్రివర్యులు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి, నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీత లక్ష్మారెడ్డిపై జరిగిన దాడిని ఖండిస్తూ పటాన్‌చెరులో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. పటాన్‌చెరు నియోజకవర్గ ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్‌రెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పాల్గొని మహిళా ప్రజాప్రతినిధులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహిళా ప్రజాప్రతినిధులపై దాడులు జరగడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని, ప్రజల తరపున సమస్యలను ప్రస్తావించే ప్రజాప్రతినిధుల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. పటాన్‌చెరు మైత్రి మైదానం నుంచి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు భారీగా నిరసన ర్యాలీ నిర్వహించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గూడెం మధుసూదన్‌రెడ్డితో పాటు నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళా ప్రజాప్రతినిధులపై జరిగిన దాడిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని, ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాప్రతినిధులకు తగిన గౌరవం, భద్రత కల్పించాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలను, ప్రజా ప్రతినిధుల గౌరవాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని వారు పిలుపునిచ్చారు.









# దూలపల్లి డివిజన్‌లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేసిన మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్. సెప్టెంబర్.8 ప్రజా న్యూస్ నెట్వర్క్ కొంపల్లి సర్కిల్, దూలపల్లి: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి సర్కిల్ దూలపల్లి డివిజన్‌లో స్థానిక కాంగ్రెస్ నాయకుడు బైరి భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై రేషన్ కార్డు లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో నిరుపేదలకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయలేదని ఆరోపించారు. అప్పట్లో ఉన్న రేషన్ కార్డు లబ్ధిదారులకు దొడ్డు బియ్యం అందించడంతో పేదలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేస్తూ ప్రతి నిరుపేద కుటుంబానికి అండగా నిలుస్తోందని తెలిపారు. అదేవిధంగా నూతన రేషన్ కార్డులను మంజూరు చేయడం ద్వారా గత పదేళ్లుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు ఉపశమనం కలిగిందన్నారు.నిరుపేదలకు ఉచిత బియ్యం అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వేల కోట్ల రూపాయల బడ్జెట్‌ను కేటాయిస్తున్నారని, పేదల సంక్షేమం కోసం చేపడుతున్న ఈ కార్యక్రమాలకు వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకుడు బైరి భాస్కర్ గౌడ్, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్, పీఏసీఎస్ చైర్మన్ నరేందర్ రాజు, మాజీ ఎంపీటీసీలు మోహన్ రావు, అశోక్, కాంగ్రెస్ నాయకులు బుచ్చిరెడ్డి ,నాగేశ్వరరావు, వెంకటేష్, గోవర్ధన్ గౌడ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు



# కేసీఆర్ ఎర్రవల్లి ఫాంహౌస్ ముట్టడి జయవంతం

(సంగారెడ్డి మండలం) ప్రజా న్యూస్ నెట్వర్క్ తేదీ 08.09.2026
నిన్న జరిగిన అసెంబ్లీ ఆవరణలో దళిత శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారిని దుర్భాషలతో అవమానపరిచి నందున తెలంగాణ రాష్ట్ర మాజ సెల్ చైర్మన్ శ్రీ కవ్వంపల్లి సత్యనారాయణ గారి ఆదేశాల మేరకు మరియు సంగారెడ్డి జిల్లా మాజ సెల్ కమిటీ చైర్మన్ శ్రీ గంగేరి శ్రీహరి గారి ఆధ్వర్యంలో దీ=సా మీజు తాతా మధు, కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు లకు వ్యతిరేకంగా 2000 దమ్ములతో కేసీఆర్ ఫాంహౌస్,ఎర్రవెల్లి గ్రామం లో చుట్టుముట్టడం, నిరసన చేస్తున్న సమయంలో పోలీసు వారు అడ్డుకున్నారు. పోలీసు వారితో తోపులాట జరిగింది. సంగారెడ్డి జిల్లా మాజ సెల్ కమిటీ, టౌన్ కమిటీ మరియు మండల కమిటీ సభ్యులను అరెస్టు చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో స్టేట్ మాజ కమిటీ సభ్యులు, సంగారెడ్డి జిల్లా కమిటీ, టౌన్ కమిటీ మరియు మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు..

# ఆరు గ్యారంటీలు.. 420 హామీలు అమలు చేయాలి: బీఆర్ఎస్

(సంగారెడ్డి మండలం)ప్రజా న్యూస్ నెట్వర్క్ తేదీ 08.09.2026
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం సంగారెడ్డిలో నిరసన చేపట్టారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సూచనలతో పాత బస్టాండ్ వద్ద డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు.అనంతరం రోడ్డుపై బైఠాయించి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. హామీల అమలులో ప్రభుత్వం కాలయాపన చేస్తోందని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. అసెంబ్లీలో మహిళా ఎమ్మెల్యేల పట్ల వ్యవహరించిన తీరును ఖండించారు. మాజీ సీఎం కేసీఆర్‌పై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చేసినట్లు ఆరోపిస్తున్న వ్యాఖ్యలపై సంగారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.నిరసన సందర్భంగా చింతా సాయినాథ్, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రజల పక్షాన ప్రశ్నించినందుకు అరెస్టులు చేసినా ఉద్యమాన్ని ఆపలేరని, హామీలు అమలు చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు.





# దళిత స్పీకర్‌ను అవమానిస్తే సహించేది లేదు: కోనాపూర్ బక్కప్ప

(సంగారెడ్డి మండలం) ప్రజా న్యూస్ నెట్వర్క్ తేదీ 08.09.2026
స్పీకర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్యే తాతా మధుసూదన్ చేసిన అనుచిత వ్యాఖ్యలను కాంగ్రెస్ ఎంపీటీసీ అభ్యర్థి కోనాపూర్ బక్కప్ప తీవ్రంగా ఖండించారు. రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న దళిత స్పీకర్‌ను అవమానించడం యావత్ దళిత సమాజాన్ని అవమానించడమేనని అన్నారు. తాతా మధుసూదన్ వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని స్పీకర్‌కు, దళిత సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలే బీఆర్ఎస్ నాయకులకు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.



# అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ని బూతు మాటలు తిట్టిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు వెంటనే అరెస్టు చేయాలి:

కుత్బుల్లాపూర్. సెప్టెంబర్.8 ప్రజా న్యూస్ నెట్వర్క్
తెలంగాణ దళిత రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపకులు అధ్యక్షులు గంధం సుమన్ మాదిగ తెలంగాణ రాష్ట్రంలో దళితులను ఉద్దేశపూర్వకంగా అవమానపరిచిన అధికారాన్ని అడ్డుపెట్టుకొని దాడులు చేసిన అధికారాన్ని రద్దు చేసి ప్రతినెల తీసుకున్న జీతాన్ని రికవర్ చేయాలి ఆస్తులు ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ కి ఆదేశాలు ఇవ్వాలి దళిత ప్రజలకు రక్షణ కల్పించాలి తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి ని కోరుచున్నాము



# స్పీకర్‌ను ఉద్దేశించి తాత మధుసూదన్ అనుచిత వ్యాఖ్యలు ఖండనీయం

**-తక్షణమే క్షమాపణ చెప్పాలి: తల్లమల్ల హాసేన్**

(సూర్యాపేట మండలం)సెప్టెంబర్ 08 ప్రజా న్యూస్ నెట్‌వర్క్ షేక్. అబ్దుల్ రజాక్,జిల్లా ప్రతినిధి :తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను ఉద్దేశించి ఎమ్మెల్సీ తాత మధుసూదన్ చేసినట్లు పేర్కొంటున్న అనుచిత వ్యాఖ్యలను మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది తల్లమల్ల హాసేన్ తీవ్రంగా ఖండించారు. శాసనమండలి సభ్యుడిగా సభా మర్యాదలు, ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన బాధ్యత ఉందని, స్పీకర్‌ను ఉద్దేశించి అనుచిత భాష ఉపయోగించడం సరికాదని అన్నారు. తాత మధుసూదన్ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి, చట్టపరమైన నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.



# తునిలో 12న దళిత ఆత్మీయ సమ్మేళనం

### -తేటగుంట క్యాంప్ కార్యాలయంలో నిర్వహణకు నిర్ణయం..

### యనమల రామకృష్ణుడు, యనమల దివ్య హాజర



తుని, సెప్టెంబర్ 8 ప్రజా న్యూస్ నెట్వర్క్:
తుని నియోజకవర్గంలో దళితుల ఆర్థిక స్వావలంబనతో పాటు సామాజిక, ఆర్థిక, రాజకీయ ప్రగతికి సంబంధించిన అంశాలపై చర్చించేందుకు ఈనెల 12న నియోజకవర్గ స్థాయి దళిత ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నారు. తుని కూటమి కార్యాలయంలో మంగళవారం ఉదయం సమావేశమైన దళిత నాయకులు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.
కూటమి ప్రభుత్వం నుంచి అందుతున్న సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగుతున్న అంశంపై సమావేశంలో చర్చించారు. ప్రభుత్వ విప్ యనమల దివ్య నాయకత్వంలో నియోజకవర్గంలోని బహుజన వర్గాలు అభివృద్ధి దిశగా సాగుతున్నాయని సమావేశంలో పేర్కొన్నారు.
అనంతరం తేటగుంటలోని క్యాంప్ కార్యాలయంలో మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడిని దళిత నాయకులు కలిసి, ఉదయం తుని కూటమి కార్యాలయంలో తీసుకున్న నిర్ణయాలను వివరించారు. ఈ నిర్ణయాన్ని యనమల రామకృష్ణుడు స్వాగతించారు.
దళిత నాయకుల ఆహ్వానాన్ని ఆయన అంగీకరించడంతో పాటు సమ్మేళనాన్ని తేటగుంట క్యాంప్ కార్యాలయంలో నిర్వహించేందుకు సానుకూలత వ్యక్తం చేశారు. ఈనెల 12న జరగనున్న కార్యక్రమానికి మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు, ప్రభుత్వ విప్ యనమల దివ్య ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు.

# సూర్యాపేట రైల్వే ఉద్యమానికి ఉపాధ్యాయ లోకం అండ

### లక్ష పోస్ట్‌కార్డుల ఉద్యమానికి తీకుళ్ల సాయిరెడ్డి మద్దతు

(సూర్యాపేట మండలం)సెప్టెంబర్ 08, ప్రజా న్యూస్ నెట్‌వర్క్,షేక్. అబ్దుల్ రజాక్, జిల్లా ప్రతినిధి :హైదరాబాద్ నుంచి సూర్యాపేటకు రైల్వే మార్గం ఏర్పాటు చేయాలని కోరుతూ రైల్వే సాధన సమితి చేపట్టిన లక్ష పోస్ట్‌కార్డుల ఉద్యమానికి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం, ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర పూర్వ అధ్యక్షులు తీకుళ్ల సాయిరెడ్డి మద్దతు తెలిపారు.



ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి స్వయంగా పోస్ట్‌కార్డు రాసి సూర్యాపేటకు రైలు మార్గం అవసరాన్ని తెలియజేశారు. సూర్యాపేట ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన రైల్వే మార్గం సాధనకు అన్ని వర్గాల ప్రజలు మద్దతుగా నిలవాలని కోరారు. ప్రజల ఆకాంక్షను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు సాధన సమితి చేస్తున్న కృషిని అభినందించారు.

# వైఎస్సార్‌సీపీ విస్తృత స్థాయి సమావేశం

**పార్టీ పరిశీలకుడు చిక్కాల రామారావుకు సన్మానం.. హాజరైన ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు**

పాయకరావుపేట సెప్టెంబర్ 8 ప్రజా న్యూస్ నెట్వర్క్:
పెందుర్తి నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ సమన్వయకర్త అన్నెం రెడ్డి అదీప్ రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో పార్టీకి సంబంధించిన పలు అంశాలపై నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గ పరిశీలకులు చిక్కాల రామారావును మాజీ మంత్రి, పశ్చిమ గోదావరి జిల్లాల రీజినల్ కో-ఆర్డినేటర్ గుడివాడ అమర్నాద్, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, పార్లమెంట్ పరిశీలకురాలు శోభ హైమావతి, రాష్ట్ర కార్యదర్శి గండి రవికుమార్, శరగడం చిన అప్పలనాయుడు తదితరులు శాలువాతో సన్మానించి మెమెంటో అందించారు.కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జ్‌లు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, మండల పార్టీ అధ్యక్షులు, వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, అభిమానులు కూడా అధిక సంఖ్యలో హాజరయ్యారు.





## యనమలను కలిసిన కాకినాడ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

**తేటగుంట క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వక భేటీ..**

తుని సెప్టెంబర్ 8 ప్రజా న్యూస్ నెట్వర్క్:
కాకినాడ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన పాలక మండలి సభ్యులు టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడిని మర్యాదపూర్వకంగా కలిశారు. తేటగుంటలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో అసోసియేషన్ తరపున యనమల రామకృష్ణుడిని సత్కరించారు. జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్‌కు నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్షుడిగా రామకృష్ణ, కార్యదర్శిగా నాని, ఉపాధ్యక్షులుగా కొయ్య శ్రీనుబాబు, నాగేశ్వరరావు, సంయుక్త కార్యదర్శిగా బైరవ కృష్ణ, కోశాధికారిగా బాబీ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులతో పాటు కాకినాడ జిల్లా రైస్ మిల్లర్స్ అందరికీ యనమల రామకృష్ణుడు అభినందనలు తెలిపారు. అసోసియేషన్ కార్యకలాపాలకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు

## బూరుగడ్డ పాఠశాలలో 'రీడ్ ఎ థాన్'



(హుజూర్ నగర్ మండలం)సెప్టెంబర్ 08,ప్రజా న్యూస్ నెట్‌వర్క్ షేక్. అబ్దుల్ రజాక్,జిల్లా ప్రతినిధి :విద్యార్థుల్లో పుస్తక పఠన అలవాటును పెంపొందించే లక్ష్యంతో మంగళవారం బూరుగడ్డ ఎంపీపీ ఎస్ పాఠశాలలో 'రీడ్ ఎ థాన్' కార్యక్రమం నిర్వహించారు. 'డ్రాప్ ఎవ్రీథింగ్ అండ్ రీడ్ ఎ బుక్' కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పుస్తకాలు చదివారు. 'నా మాటలు--నా కథ' కార్యక్రమంలో విద్యార్థులు కథలు చదివి తమ ఆలోచనలను వ్యక్తపరిచారు. పఠనం ద్వారా భాషా నైపుణ్యాలు, పదజాలం మెరుగుపడతాయని ఉపాధ్యాయులు తెలిపారు.

## అసెంబ్లీ స్పీకర్, దళిత బిడ్డ గడ్డం ప్రసాద్ పై బి ఆర్ ఎస్ ఎమ్మెల్సీ తాత మధు చేసిన అనుచిత



కుత్బుల్లాపూర్. సెప్టెంబర్.8 ప్రజా న్యూస్ నెట్వర్క్ ..
వ్యాఖ్యలను నిరసిస్తూ గండి మైసమ్మ చౌరస్తా లో తాత మధు దిష్టిబొమ్మ ను దహనం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. .పాల్గొన్న టీపీసీసీ ప్రోటోకాల్ అండ్ కో ఆర్డినేషన్ కమిటీ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి, గ్రంథాలయం సంస్థ జిల్లా చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ అమరం ముత్యం రెడ్డి, డివిజన్ అధ్యక్షులు మల్లేష్ యాదవ్, దుండిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్,సీనియర్ నాయకులు ఆకుల ప్రేమ్ పటేల్ పాల్గొన్నారు



## నూతన ఫిషరీస్ సొసైటీ ఏర్పాటు

కుత్బుల్లాపూర్. సెప్టెంబర్.8 ప్రజా న్యూస్ నెట్వర్క్
కలెక్టర్ కార్యాలయంలో ఫిషరీస్ శాఖకు సంబంధించిన నూతన సొసైటీ ఏర్పాటు సందర్భంగా ప్రొసీడింగ్ ఆర్డర్‌ను మన్నే రాజు చేతుల మీదుగా అందజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఫిషరీస్ ఆఫీసర్ వెంకయ్య , గ్రామస్తులు రాము సత్యనారాయణ నర్సింగ్ పోచయ్య మరియు పలువురు పాల్గొన్నారు. నూతన సొసైటీ ద్వారా మత్స్యకారుల అభివృద్ధికి మరింత సహకారం అందాలని ఆకాంక్షిస్తున్నాము.

# నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యం

### -ఈ నెల 19న కోదాడలో మెగా జాబ్ మేళా..

### యువతకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పిలుపు



(కోదాడ మండలం), సెప్టెంబర్ 08,ప్రజాన్యూస్ నెట్‌వర్క్,షేక్.అబ్దుల్ రజాక్, జిల్లాప్రతినిధి :
నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఈ నెల 19న కోదాడ పట్టణంలోని సి.సి.రెడ్డి కాన్వెంట్ స్కూల్‌లో ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమల శాఖ, సింగరేణి సంస్థ సహకారంతో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కోదాడ నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై తమ విద్యార్హతలకు తగిన ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు.

# విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి.. కాంగ్రెస్ నాయకుల పరామర్శ



(త్రిపురారం మండలం )సెప్టెంబర్ 08, ప్రజా న్యూస్ నెట్‌వర్క్ :
త్రిపురారం మండలం రాజేంద్రనగర్ గ్రామంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. ఇస్లావత్ సేలి విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామానికి చేరుకుని మృతదేహానికి నివాళులర్పించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ విషాద సమయంలో కాంగ్రెస్ పార్టీ కుటుంబానికి అండగా ఉంటుందని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు అలంపల్లి జానయ్య, ముడిమల్ల బుచ్చిరెడ్డి, చంద్రారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నర్సిరెడ్డి, అనంతరెడ్డి, వెంకట్‌రెడ్డి, వీరయ్య, బిట్టు రవి, గగినేపల్లి చంద్రారెడ్డితో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 15 ఏళ్ల సేవకు జిల్లా స్థాయి గుర్తింపు

**మాధవరాయినిగూడెం కాటబోయిన వెంకటేశ్వర్లుకు ఉత్తమ సేవా అవార్డు**

(హుజూర్‌నగర్ మండలం), సెప్టెంబర్ 08,ప్రజా న్యూస్ నెట్‌వర్క్,షేక్.అబ్దుల్ రజాక్, జిల్లా ప్రతినిధి :హుజూర్‌నగర్ మున్సిపాలిటీలో 15 ఏళ్లుగా అంకితభావంతో సేవలందిస్తున్న మాధవరాయినిగూడెంకు చెందిన మున్సిపల్ ట్రాక్టర్ డ్రైవర్ కాటబోయిన వెంకటేశ్వర్లుకు జిల్లా స్థాయి ఉత్తమ సేవా అవార్డు లభించింది. జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఆయనను మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ ఘనంగా సన్మానించి అభినందించారు. 8వ వార్డు నుంచి 14వ వార్డు వరకు పారిశుధ్య సేవల్లో భాగంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు అందిస్తున్న సేవలను గుర్తించి ఈ అవార్డు దక్కడం అభినందనీయమని 14వ వార్డు కౌన్సిలర్ దగ్గుపాటి కవిత బాబురావు అన్నారు. తన సేవలను గుర్తించి ప్రోత్సహించిన కలెక్టర్, చైర్మన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మేరీగా అశోక్, కౌన్సిలర్‌కు వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పులిచింతల వెంకటరెడ్డి, అమరబోయిన సతీష్, దానమ్మ, కార్తీక్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# రైతు మార్కెట్ నిర్మాణంపై స్థానికులతో చర్చ

### పాయకరావుపేట పంచాయతీ కార్యాలయంలో సమావేశం..

పాయకరావుపేట సెప్టెంబర్ 8 ప్రజా న్యూస్ నెట్వర్క్:
పాయకరావుపేట అరటికాయల మార్కెట్ ప్రాంతంలో రైతుల స్వచ్ఛంద మార్కెటింగ్‌కు వీలుగా ప్రభుత్వం ప్రతిపాదించిన రైతు మార్కెట్ నిర్మాణానికి సంబంధించి స్థానికులతో పంచాయతీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. మార్కెట్ నిర్మాణం కోసం ఇటీవల స్థల పరిశీలన చేపట్టిన నేపథ్యంలో అక్కడ నివాసం ఉంటున్న వారితో అధికారులు, ప్రజాప్రతినిధులు చర్చించారు.స్థానికులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సహకరించాలని రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు సూచించారు. ఈ సందర్భంగా స్థానికుల అభిప్రాయాలను తెలుసుకుని వారితో చర్చించారు.సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు చించలపు ప్రదీప్, పట్టణ పార్టీ అధ్యక్షుడు యాల్ల వరహాలుబాబు, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పల్లా విలియం కేరి, మండల తెలుగు యువత అధ్యక్షుడు గొల్లపల్లి రావు, ఆర్బ త్రినాథ్, పంచాయతీ కార్యదర్శి శివరాం, కుమార స్వామి, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

